"అమ్మా! అమ్మా! చూడమ్మా, అత్తయ్య నన్నేడిపిస్తూంది!" శకుంతల భుజాల మీదికి వాలి గారాలు పోతూంది అర్చన.

"ఏమంటుందేమిటి నా చిన్నారి తల్లిని" ముందుకు లాక్కుంది కూతుర్ని శకుంతల.

"మరేం! నువ్వూ, నాన్నగారు మాత్రమేనట ఊరెళ్లేది. నేనేమో ఇక్కడే అత్తయ్య వాళ్ల దగ్గరే ఉండాలట!"

చక్రాల్లాంటి అర్చన కళ్ల నిండా అంతులేని అనుమానం. అయినా అమ్మతనని వదిలెయ్యదులే అనే ధీమా!

కాసేపు ఏమి మాట్లాడలేక పోయింది శకుంతల.

అమ్మకోసం

– ఎమ్. హేమలత



"అమ్మా! చెప్పమ్మా, నా బట్టలు కూడా సర్దుతున్నావు కదూ!" రెట్టించింది అర్చన.

"అరూ! చూడమ్మా! నీకిప్పుడు హాలీడేస్ కదా. అత్తయ్య పావం ముచ్చట పడుతోంది నీతో ఆడుకోవడానికి."

"ఛీ! ఎవరయినా పెద్దవాళ్ళు పిల్లలతో ఆడుకుంటారేటి... !"

"తప్పు! అలా అనకూడదు. ఒక్క పది రోజులే కదా. తరువాత నాన్నగారొచ్చి నిన్ను తీసుకుని వస్తారులే. కల్పన కూడా లేదు. నువ్వున్నా ఇక్కడ కొద్ది రోజులుంటే అత్తయ్యకు బావుంటుంది" - బుజ్జగిస్తున్నా శకుంతల కళ్ళు వర్షించటానికి సిద్ధంగా ఉన్న శ్రావణ మేఘాల్లా ఉన్నాయి.

"ఊఁ...ఊఁ... నువ్వెప్పుడూ ఇంతే. పోయినసారి కూడా 'కల్పన లేదు కదా'... అంటూ, నన్నిక్కడే ఉంచేసి వెళ్లావు. నాకిక్కడ ఒక్కటే బోర్! మరి నేను ఇక్కడ అత్తయ్యతో ఉంటే అక్కడ నువ్వు మాత్రం ఎవ్వరితో ఆడుకుంటావు?" ఒక్కదానివే ఎలా ఉంటావ్...?"

దీనికేం సమాధానం చెప్తావ్!- అన్నట్టు చూస్తూ, నిల్చున్న కూతురిని గుండెలకు అదుముకుంది సమాధానం చెప్పలేనిదయి శకుంతల.

"అరూ!" అంటూ వచ్చాడు రఘు.

"నాన్నా"! అమ్మతో నువ్వయినా చెప్పు నాన్నా! నేను కూడా మీతో వచ్చేస్తాను. నేనిక్కడ ఉండను కాక ఉండను. నాకు బోరంటే బోర్!" శకుంతలను వదిలి రఘు చెంత చేరింది ఆరేళ్ల అర్చన.

"కొద్ది రోజులే కదా అరూ! కిరణ్ బావ ఎలాగూ ఉంటాడు కదా"

"ఆఁ! కిరణ్...! ఎప్పుడూ కామిక్స్ చదువుతూ కూర్చుంటాడు. నాతో ఆడుకుంటానికి వస్తాడేంటి. అయినా, ఇక్కడ నేనుండనునాన్నా!" రఘు మెడను వాటేసుకుంది అర్చన.

శకుంతలను నిస్సహాయంగా చూస్తుండిపోయాడు రఘు!

"ఏమంటోంది మనుమరాలు?" రంగప్రవేశం చేశారు రామారావు, రఘు మామగారు.

"ఏం లేదండీ! అరూ ఇక్కడ ఉండనని పేచీ పెడుతూంది" అన్నాడు, రఘు

"ఆఁ... నాలుగు రోజులు పేచీ పెడుతుంది; తరాత తనే సర్దుకుంటుంది అంతేగా..."

ఆయన మాటలను అడ్డగిస్తూ రఘు, "పాపా! మొన్న నేను నీకు కొన్న ఫ్రాకు అత్తయ్యకు చూపించనే లేదు కదూ! తీసుకురా చూపిద్దాం" కూతుర్ని కిందికి దించాడు, రఘు

తూనీగలా రివ్వున దూసుకుపోయింది. అరూ-శకుంతలను తన బుల్లి చేతులతో లాగుతూ!

"మామగారూ! పసిపిల్లని బెదిరించి అదిలిస్తే మరింత బెంబేలు ఎత్తిపోతుంది" కొద్ది రోజులు అటూ, ఇటూ తిప్పితే అలవాటు పడుతుంధి"

"ఈ గొడవలూ - పేచీలు ఎప్పుడూ ఉండేవేలేవయ్యా. మీరు నాలుగు రోజులు కనిపించకపోతే పేచే పెడుతుందేమో కాని, అనలు ఎప్పటికీ ఇక్కడే ఉండిపోవాలని చెప్పేస్తే తనే రాజీ పడుతుంది"

"ఏమోనండీ! నేనూ, శకుంతల గుండె రాయి చేసుకున్నాము. కాని అర్చనదే పసి హృదయం...."

"నువ్వేమీ కంగారు పడకు. కొద్ది రోజులలో అదే సర్దుకుంటుంది. ఎంతయినా కన్నతల్లే గదా నిర్మల- ఆ మాత్రం కూతురుని మాలిమి చేసుకోలేదూ!"

అర్చనతో శకుంతల రావటం గమనించి మాటలు మింగేశాడు రామారావు.

ఎంత తేలికగా అన్నాడు- "నిర్మలే కదా కన్న తల్లి" అని. ప్రాణం చివుక్కుమంది శకుంతలకు. అవునూ!నిజం ఎప్పుడూ చేదుగానే ఉంటుంది. అర్చన కన్నతల్లి నిర్మల గాక తనా? తనకంతభాగ్యమా? అర్చన తన కూతురు కాదంటే నమ్మశక్యం కావటం లేదు. శకుంతల అంతరంగం ఆరేళ్ళ నాటి రోజులుని స్మరించింది.

** ** ** **

"అరే! నిర్మలా!! ఏమండోయ్! ఎవరొచ్చారో చూడండి" శకుంతల కేకకి షేవ్ చేసుకుంటున్న రఘు ఉన్నపళంగా బయటికి వచ్చాడు.

మూణ్ణెల్ల పసికందులను- ఇద్దరిని- ఎత్తుకుని దిగుతున్నారు నిర్మలా, నిర్మల తల్లి- ఆటోలోంచి.

"అదేంటమ్మా! లెటర్ కూడా రాయకుండా ఇలా వచ్చారు. కనీసం టెలిగ్రామ్ అయినా ఇవ్వచ్చుగా" ముఖం మీది సోపు గబగబా టవల్‌తో తుడిచేసి సూట్‌కేస్‌లు అందుకున్నాడు రఘు.

"ఏమిటోరా! నిర్మల ఊపిరి ఆడనివ్వలేదు. వాళ్ళాయన, మామగారు పర్మిషన్ ఇచ్చారట. ఇక నాదే ఆలస్యం... అన్నట్టు ప్రయాణం చేయించింది."

ఒళ్ళో పాపను ఎక్కడ పడుకోపెట్టాలో తెలియక, అటూ ఇటూ చూస్తున్న అత్తగారి చేతిలోనుంచి అందుకుంది శకుంతల, మూడు నెలల పసికందుని- అదే అర్చనను.

"సరే! సరే! ఆ విషయాలు అన్నీ మాట్లాడుకోవచ్చు. ముందు మీరు లేచి కాళ్ళు చేతులు కడుక్కోండి "శకూ! వాళ్లకి కాఫీ అవీ చూడు" పురమాయించాడు భార్యను రఘు.

** ** **

మంచం మీద పడుకున్న రఘు, ఆలోచనలో పడ్డాడు. తల్లి వచ్చిన దగ్గరనుంచి చెవిలో ఇల్లు కట్టుకుని పోరుతుంది. నిర్మల కవల పిల్లల్లో ఒక పాపను పెంచుకోమని కాని తనకీ ఎంటో అంత సబబుగా అనిపించటం లేదు. ఎంతయినా కన్నతల్లి చూస్తూచూస్తూ పరాయి వాళ్ళ చేతికి-ఎంత అన్న అయినప్పటికీ-ఇస్తుందా? ఇచ్చి సంతోషంగా ఉండగలదా? వీళ్ళిప్పుడు ఇంత తొందరపడి ఇలా రావడానికి కారణం ఏమిటో తెలియని మూర్ఖుడు కాదు రఘు. పదేళ్లయినా పిల్లలు కలగని తను డాక్టర్ సలహా మేరకు అనాథశరణాలయంనుంచి ఒక బిడ్డను పెంచుకోతలచినట్టు అమ్మతో ప్రస్తావించడమే దీనికి నాంది!

గదిలో కొస్తున్న శకుంతల చేతిలో పసికందు. జాగ్రత్తగా మరింత అపురూపంగా పొత్తిళ్ళలోని పాపాయిని పక్కపై పడుకోబెడుతున్న శకుంతలని విస్మయంగా చూశాడు రఘు.

"అదేంటి శకూ ఆ పని! ఇక్కడికి తెచ్చావేంటి! అర్థరాత్రి పాలకోసం ఏడవదూ!"

"మరేం పర్లేదు లేండి. ఏడిస్తే నేను తీసుకెళ్ళి నిర్మలకు ఇచ్చి వస్తాను" అర్చన పక్క సర్దుకు కూర్చుంది శకుంతల.

"అయినా తల్లి దగ్గర ఉండాల్సిన పసికందు..."

'ఏవిట్రా అలా అయిపోయావ్?' మార్కెట్లో కలసిన చిన్ననాటి స్నేహితుణ్ణి పలకరించాడు పరమేశ్వర్.

ఏం చెప్పనురా? ఉద్యోగం లేకపోయినా పెళ్లి చేసుకుంటే కట్నం డబ్బులతో టిప్‌టాప్‌గా బతికేయవచ్చనుకొన్నాను. పెళ్లయ్యాక ఈ చొక్కా లుంగీ తప్ప అసలు మంచి బట్టలు వేసుకునే యోగ్యతే కోల్పోయాను. వంటిల్లు, కూరగాయల మార్కెట్టు. ఇదే నా ప్రపంచం. వాపోయాడు జోగినాథం.

"ఇక మీదట నేనే ఆ తల్లిని, ఈ అర్చనకు" సగర్వంగా పలికిన శకుంతలకేసి ఆశ్చర్యంగా చూశాడు రఘు.

"అయితే నిర్ణయాలన్నీ అయిపోయాయన్న మాట...!"

"అవునండీ.. వదినకెలాగూ కవలల్ని సాకటం కష్టం. కిరణ్ అల్లరితోనే తనకుసరిపోతుంది. అటువంటిది ఇప్పుడు మరో ఇద్దరు చంటి పిల్లలని... ఎంత కష్టం. అందునా వదిన వాళ్ళ అత్తగారయినా వుంటే అది వేరే విషయం."

"ఓపిక లేకపోతే, పెంచేవాళ్ళు లేకుంటే, పని వాళ్ళని పెట్టుకుంటారు- అంతేకాను...."

"అదేంటండీ అలాగంటారు. మనమెలాగు పాపను

"అమ్మా పక్కింటి అంకుల్‌కు ఏమైంది? హాస్పిటల్‌లో చేర్చారు?" అడిగింది విద్య.

"అంకుల్‌పై నుంచి వాహనం వెళ్ళింది అందుకని! చెప్పింది తల్లి.

"మరే మనపై నుంచి కూడా వెళ్తుంటాయిగా వాహనాలు?" అమాయకంగా అడిగింది విద్య.

"...ఎలా?" ప్రశ్నించింది తల్లి.

"అదేంటి విమానాలు కూడా వాహనాలేగా! రోజు మన ఇంటి మీంచి వెళ్తుంటాయిగా?" ఆశ్చర్యంగా అంది విద్య.

రంగనాయుడు కొవ్వూరు

పెంచుకోవాలనుకుంటున్నాం కదా! అనాథశరణాలయం పాపకంటే నిర్మల వదిన పాపే అయితే మరింత మంచిది కదా?" పాప బుగ్గలను సున్నితంగా సవరిస్తోంది శకుంతల.

"శకూ! నీకు ఎంత చెప్పినా అర్థం కాదేంటి. తల్లీ, తండ్రీ లేని అనాథయితే వాడికి ఆసరా కల్పించిన వాళ్ళమయి తల్లీ-తండ్రీ లేని లోటు తీరుస్తాం. అంతే గానీ ఇలా నిర్మల కూతురుని పెంచటం... ఎంటో నాకు అంత బాగనిపించటం లేదు."

"సర్లెద్దురూ! పొద్దుట మాట్లాడుకుందాం. లైటు ఆర్పండి. పాపాయి నిద్రలేస్తుంది" పాప పక్కన చోటు చేసుకుంటూ అంది శకుంతల.

రఘు చెప్పిన సంశయాలన్నీ పటాపంచలు చేశారు వదినా ఆడపడచులు.

కవల పిల్లలను పెంచడమే కష్టమనుకుందో, అన్నయ్య దగ్గర తన పిల్ల పెరిగితే ఆస్తి కలుస్తుందనుకుందో, లేక పిల్లలు లేని వదిన బాధ తీర్చినట్లవుతుందనుకుందో.. కాని మొత్తానికి నిర్మల కవల పిల్లల్లో ఒక పాపని [అర్చనని] అన్న వదినల ఒడిలో వేసి వెళ్ళింది. అంతే కాదు. "మీ కిష్టమయితే పాపను దత్తు తీసుకున్నా మాకేమి అభ్యంతరం లేదు" అని కూడా చెప్పి వెళ్ళింది నిర్మల.

కాని ఈనాడు....

శకుంతల హృదయం ఆక్రోశించింది.

కళ్లయినా తెరవని పసికందును కళ్ళలో పెట్టుకుని పెంచింది తను. ప్రాణంగా పెంచింది. పాప నవ్వితే తను నవ్వి, పాప ఏడిస్తే ఏడ్చి, అడుగు వేసిననాడో పండగ, అమ్మా అని పిలిచిననాడో సంబరం, పాపే తన జీవితం అన్నట్టు జీవించింది. రఘు కూడా క్రమేణా అర్చన ముద్దు మాటలకు, మురిపంపు చేష్టలకు మురిసిపోయేవాడు. అర్చన తమ కన్న పిల్ల కాదన్న విషయం మరిచారా దంపతులు.

కాని విధి వైపరీత్యం....!

నాలుగు రోజుల జ్వరంతో కవల పిల్లల్లో పెద్దదయిన కల్పన జీవితం ముగిసింది. కూతురు పోయిన దుఃఖంతో నిర్మల పిచ్చిదే అయ్యింది. అన్నాహారాలు మాని నెల రోజులు ఏడ్చింది. కాని పోయిన పిల్ల తిరిగిరాదు కదా! నిర్మలను ఓదార్చడానికి వచ్చిన అన్నా - వదినలని వారి వద్ద పెరుగుతున్న చిన్నారి అర్చనని చూచి మరింత కుంగిపోయింది నిర్మల. ఆ ఉన్న పది రోజులు అర్చనను దగ్గరికి తీస్తున్న నిర్మలను చూచి జాలిపడింది శకుంతల.

తాము ఊరు వచ్చేస్తుంటే అర్చనని కొద్ది రోజులు ఉంచమని ప్రాధేయపడింది నిర్మల. మామగారు కూడా బలవంత పెట్టడంతో కాదనలేక అర్చనను బుజ్జగించి నాలుగు రోజులు ఉండమని వదిలి వచ్చారు శకుంతల, రఘు.

కానీ మూడోనాడే నిర్మల మామగారు అర్చనని తీసుకుని హైదరాబాద్ వచ్చేశారు. అర్చన పేచీ పెట్టి గొడవ చేస్తోందని. వెక్కి వెక్కి ఏడుస్తున్న అర్చనను ఆబగా గుండెలకదుముకుంది శకుంతల.

వారం రోజులు గడిచీ గడవక ముందే తల్లీ కూతుళ్ళ సంతోషాలకు అవరోధంగా, అశనిపాతంలా వచ్చిందా ఉత్తరం. కల్పన చనిపోయినప్పటి నుంచి బెంగతో నిర్మల నీరసించిపోయిందని, మీరు అందరూ కలిసి వచ్చి నెల రోజులు ఇక్కడ ఉంటే అర్చనను చూసి అయినా కొంత సేద తీరుతుందని ఉత్తరం చదివి అవాక్కయింది, శకుంతల. రఘు ఆలోచనారహితుడయ్యాడు. ఏం సమాధానం రాయాలో తోచలేదు. ఆఖరికి

శకుంతలను, అర్చనని ప్రయాణం చేయించాడు రఘు. నెల రోజుల తరువాత తను వచ్చి తీసుకుని వస్తానని చెప్పాడు.

కాని పరిస్థితులు విషమించాయి. అర్చన లేకపోతే బ్రతుకలేనంటుంది నిర్మల. నిర్మలకు ఆసరాగా వున్న రఘు తల్లి కూడా నిర్మలనే బలపరిచింది. పిల్ల శకుంతలపై బెంగ పెట్టుకుంటుందన్న విషయం కొట్టి పారేశారు తల్లీ, చెల్లి

శకుంతల బాధ చెప్పనలవి కాదు. కాదు కూడదని అర్చనను ఉంచేసుకోవటానికి తనకేం అధికారం ఉంది? తను నవమాసాలు మోసిన కన్నతల్లి కాదుగా! ఆరు సంవత్సరాలు ఆయాలాగా పోషించింది. అంతే...!

'తల్లీ బిడ్డలని ఏ జన్మలో విడదీశానో ఈనాడిలా గొడ్రాలిని అయ్యాను. మళ్ళీ ఈ పాపం నాకెందుకు? ఆ కన్నతల్లి తన ప్రాణంలో ప్రాణం రక్తంలో రక్తాన్ని కోల్పోయి, అందుబాటులో ఉన్న తన ప్రాణం కోసం పరితపిస్తుంటే తానెవ్వరు అడ్డు నిలవడానికి...?' శకుంతల గుండె దిటవు చేసుకుంది. రఘుకు నచ్చచెప్పింది. నాలుగు రోజులని అర్చనని మరిపించి వెళదామని ఒప్పించింది.

తన పక్కలో ఆదమరిచి నిద్రిస్తున్న అర్చనను వదిలి భర్తతోపాటు రిక్షా ఎక్కుతున్న శకుంతల హృదయంలో అంతులేని అగాధం. నిర్లిప్తంగా ఎటో చూస్తున్న భర్తను పలకరించడానికి కూడా భయపడింది శకుంతల... భర్త వద్దన్నా పట్టువట్టి పాపని పెంచి అతనికి ఆవేదనని మిగిలించిన అపరాధం తనదేనని ఆక్రోశించింది శకుంతల హృదయం.

ఇంటికి చేరిన ఆ ఇద్దరు ఆ ఇంట్లో ఉండలేకపోయారు. ఎక్కడ చూసినా అర్చన గుర్తులే. అర్చన కేరింతలే. కొద్ది రోజులు సెలవుపెట్టి అలా తిరిగి వద్దామని నిర్ణయించుకున్నారు. అనుకోకుండా రఘు ఆఫీసు పనిపై ఢిల్లీ వెళ్లవలసి రావటంతో ఇద్దరూ బయలుదేరారు. ఢిల్లీ, ఆగ్రా, నాసిక్, ఋషికేష్ యాత్రలు తిరుగుతున్న శకుంతల - రఘు, అర్చనని మరిచిలేకపోయారు. పెంచిన మమకారానికే మనం ఇంత బాధపడుతుంటే కన్నతల్లి బిడ్డమీద ప్రేమనెలా చంపుకోగలదు?... అని తలపోశారు రఘు, శకుంతల.

పదిహేను రోజుల యాత్రానంతరం ఢిల్లీ చేరిన రఘుకు ఆఫీస్ టేబిల్‌పై అర్జంట్ మెసేజ్ కనిపించింది. హైదరాబాద్ ఆఫీసుకు వెంటనే కాంటాక్ట్ చేయమని. ఆదుర్దా పడుతూ ట్రంకాల్‌చేసి నిరుత్తరుడయ్యాడు రఘు. వెంటనే శకుంతలను ప్రయాణం చేయించాడు హైదరాబాద్‌కు.

"ఏంటండీ ఇంత అర్జంటు?" అంటే 'చెప్తాను, చెప్తాను, పదా! ప్లేన్‌కు టయిమ్ అవుతుందని", ప్లేన్ ఎక్కించి నెమ్మదిగా చెప్పాడు, "అర్చనకు సీరియస్‌గా ఉందని, మనల్ని వెంటనే రమ్మని టెలిగ్రాం ఇచ్చారు" అని.

"అయ్యో! అదేమిటండీ ఇంత నింపాదిగా చెప్పారు. ఎన్ని రోజులయ్యిందో టెలిగ్రాం వచ్చి" గట్టిగా ఏడ్వటం మొదలుపెట్టింది శకుంతల. ఉష్ శకూ! నిన్నే! నిన్ననే వచ్చింది టెలిగ్రాం. కంగారు పడకు. అన్నిటికి ఆ భగవంతుడే ఉన్నాడు. మనమిప్పుడు ఏడ్చి చేసేదేమి లేదు. ట్రయిన్‌లో వెళితే ఆలస్యం అవుతుందనే కదా!

విదేశాలలో చిత్రనిర్మాణం జరుగుతుంది. అక్కడ విదేశీ యువతి ప్రేమలో పడ్డాడు హీరో. ఒకరోజు హీరోను ఆమె ఇలా అడిగింది ఇంగ్లీషులో...

"నన్ను నీవు గాఢంగా ప్రేమిస్తున్నావా?"

"నీ కళ్ళతో నా మనసును చదువు తెలుస్తుంది" చెప్పాడు హీరో

"నాకు భారతీయ భాషలు చదవడం రాదుగా?" అమాయకంగా అందామె.

కసిశ్రీ, భాగ్యనగర్

ప్లేన్‌లో వెడుతున్నాం" అని, భార్యను అనునయించాడు రఘు. ఏడుస్తూనే ఉండిపోయింది శకుంతల ప్రయాణం అంతా...!

* * * * *

టాక్సీ దిగగానే పరుగు తీసింది శకుంతల. "వదినా!" అంటూ ఎదురొచ్చి కావలించుకుంది నిర్మల.

"నిర్మలా! ఏదీ నా అరూ? ఎక్కడుంది?..." పిచ్చిదానిలా నిర్మలని పట్టుకుని కుదిపేసింది శకుంతల.

"ఉష్! నెమ్మది ఏంటా అరుపులు. పద! పద! మేడమీద గదిలో ఉంది. ఇద్దరు డాక్టర్లు చూస్తున్నారు" అత్తగారి మాటలకు శకుంతల ఒక్క ఉదుటున మేడ



ఏదో రాసుకుంటున్న మిత్రుడికేసి చూస్తూ...

'నాకు పెన్ను మీద బుర్ర [క్యాపు] ఉంటే రాయరాదు" అన్నాడు యాదగిరి.

అతని మిత్రుడు యాదగిరి తలకేసి చూస్తూ...

"పాపం... నాకు బుర్ర లేకపోతే కలం సాగనే సాగదు" చెప్పాడు.

కసిశ్రీ, భాగ్యనగర్

మెట్లెక్కి గదిలోకి దూసుకుపోయింది.

తెల్లటి పక్కపై, తెల్లగా పాలిపోయిన ముఖంతో పడుకునుంది అర్చన. "అరూ! అంటూ ఒక్క ఉదుటున అర్చనని చేరింది శకుంతల పక్కన ఉన్న డాక్టరు "నిశ్శబ్దం" అని సైగ చేశాడు. అర్చన పక్కపై కూర్చున్న శకుంతల అర్చన తలపై చేయివేసి తన్నుకువస్తున్న దుఃఖాన్ని ఆపుకోవటానికి విఫలయత్నం చేసింది. తన ప్రమేయం లేకుండా జారిపోతున్న అశ్రుధారలను ఆపలేకపోయింది. అర్చన ముఖాన్ని తడుపుతున్న కన్నీళ్ళను పమిట కొనతో తుడుస్తూ "అరూ! నా చిట్టి తల్లీ...' అంటూ ముద్దుల వర్షం కురిపించింది. శకుంతల ముద్దుల ధాటికి కళ్ళు తెరిచింది అర్చన.

స్థిరం లేకుండా అటు ఇటు తిప్పిన చూపులను శకుంతల మీద కాసేపు ఉంచింది. వెంటనే ఆ పసిదాని ముఖంలో ఆనందం చోటు చేసుకుంది. "అమ్మా!" అంటూ చేతులెత్తి లేవబోయి, నీరసనంతో చేతులు వాల్చేసింది.

"అరూ! నా బంగారు తల్లీ..." అంటూ అర్చనను ఎత్తి తన భుజంపై వేసుకుంది శకుంతల.

"ఎక్కడికెళ్ళారమ్మా నువ్వూ, నాన్నా..?" "అంటూ అర్చన తన ముఖాన్ని శకుంతల గుండెల్లో దాచేసుకుంది. కన్నీళ్ళను కలబోసుకుంటున్న ఆ తల్లీ కూతుళ్ళను అలా చూస్తూ నిలుచుండిపోయారు. మిగిలిన వాళ్ళంతా.

శకుంతల పరిచర్యలతో పది రోజులకే లేచి కూర్చుంది అర్చన. శకుంతల కొంగు వదలటంలేదు.

"అమ్మా! నేను అత్తయ్య పాపనట...! నానమ్మ చెప్తూంది. కిరణ్, కల్పనే కదా అత్తయ్య పిల్లలు. నేను నీ పాపనే కదూ! నేను బుజ్జి పాపగ ఉన్నప్పుడు అమ్మ ఒళ్ళో కూర్చున్న ఫోటో ఉంది. కావాలంటే చూపిస్తాను రా... అని అన్నా కూడా కాదులే అంటుంది నాయనమ్మ...!" "అర్చన ఎడతెగని సంభాషణా ప్రవాహంలో తడిసి ముద్ద అవుతుంది శకుంతల.

"నిజమే. ఆ చిన్నారి హృదయంలో అమ్మను నేనే! కళ్ళు విప్పి తొలిసారి చూసింది కూడ నన్నే!. "అవునమ్మా నేనే నీ అమ్మను. నాయనమ్మ తమాషాగా అందిలే.

"ఇంకెప్పుడు నన్నొదిలి వెళ్ళవద్దు" రాత్రిళ్ళు నిద్రపోయే ముందు కూడా ఇదే వరస. ఎన్ని వాగ్దానాలు తీసుకుంటుందో చిట్టి తల్లి అర్చన!

అర్చనతో ఊరికి ప్రయాణం అయిన శకుంతలకు పసుపు కుంకుమలిచ్చి తాంబూలం చేతిలో పెడుతూ అంది నిర్మల "వదినా! నేనొకనాడు కోల్పోయిన పెన్నిధి, అయాచితంగా నీ వశం అయ్యింది. నేను మళ్ళీ అది కోరడం ఎంత తెలివి తక్కువో అర్థం అయ్యింది..."

"నిర్మలా! నువ్వు అలా బాధపడితే..."

"ఒద్దొదినా! నన్నాపకు. నాకు ఇప్పుడు ఏ బాధ లేదు. నా బిడ్డ నా కళ్ళెదుటే ఉండాలని ఆశించానే కాని నా బిడ్డకో హృదయం ఉంది. ఆ హృదయం వేరొకరి సొంతం అయిందని అర్థం చేసుకోలేకపోయాను. నా మూర్ఖత్వంతో పిల్లనే పోగొట్టుకునేదాన్ని అయ్యో! కన్నతల్లి అని నువ్వు జాలిపడి, నీ పెంచిన ప్రేమను త్యాగం చేయగలిగావు గాని ఆ చిన్ని హృదయానికేం తెలును ఇవన్నీ మనిద్దరం కలిసి పసిదాన్ని బాధపెట్టాం" అర్చనను దగ్గరికి లాక్కుని గట్టిగా ముద్దు పెట్టుకుంది నిర్మల.

నిర్మలను వదిలించుకుని శకుంతల వెనక దాక్కుంది అర్చన.